**విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ నిర్ణయము కొరకు దీ.09-02-2012న ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు.**

1/712 - విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన బ్రహ్మానందరెడ్డి, దర్శిపేట, కృష్ణలంక (అంబేద్కర్), ఓ.డి.ఏ కమ్యూనిటీ హాల్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి ఈ దిగువ తెలిపిన షాపులకు లీజు కాల పరిమితి వాటికెదురుగా చూపబడిన విధముగా ముగిసినందున సదరు షాపుల లీజు కాల పరిమితి మరియొక మూడు సంవత్సరముల కాలమునకు జీ.ఓ.యం.యస్. నెం.389, తేదీ.24-9-2004 ప్రకారము ప్రస్తుత లీజు షరతుల ననుసరించి, ప్రస్తుతము చెల్లించుచున్న అద్దెపై 33 1/3 శాతము చొప్పున అద్దెను పెంపుదల చేయవలసివున్నది. మరియు కేంద్ర ప్రభుత్వము వారికి చెల్లించవలసిన 10% సర్వీసు టాక్సు కూడా లీజుదారుల నుండి వసూలు చేయవలసి వున్నది. సదరు షాపుల వివరములు ఈ దిగువ చూపబడినవి.

I. Brahmananda Reddy Shopping Complex:-

| S. No. | Shop No. | Name of the Lessee | First allotment date | Lease expiry date | Present rent Rs. | 33 1/3% rent enhanced | Enhanced Rent to be collected Rs. | Service Tax @ 10.3% | Lease period to be extended |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 8 | Sri A.Balaiah Yadav | 24-2-09 | 23-2-2012 | 1500 | 500 | 2000 | 206 | 24-2-2012 to 23-2-2015 |
| 2 | 10 | K.Usha Rani | 4-4-02 | 3-4-2011 | 1333 | 444 | 1777 | 183 | 4-4-2011 to 3-4-2014 |
| 3 | 11 | Sri G.Kameswara Rao | 7-2-09 | 6-2-2012 | 1500 | 500 | 2000 | 206 | 7-2-2012 to 6-2-2015 |
| 4 | 17 | Sri S.Sudhakar | 24-2-09 | 23-2-2012 | 1500 | 500 | 2000 | 206 | 24-2-2012 to 23-2-2015 |
| 5 | 23 | Sri SK.Abdul Razak | 10-3-09 | 9-3-2012 | 500 | 167 | 667 | 69 | 10-3-2012 to 9-3-2015 |
| 6 | 24 | Sri T.Srinu | 12-12-08 | 11-12-2011 | 500 | 167 | 667 | 69 | 12-12-2011 to 11-12-2014 |
| 7 | 25 | Sri T.Srinu | 12-12-08 | 11-12-2011 | 500 | 167 | 667 | 69 | 12-12-2011 to 11-12-2014 |
| 8 | 27 | Sri T.Rama Rao | 11-12-08 | 10-12-2011 | 500 | 167 | 667 | 69 | 11-12-2011 to 10-12-2014 |
| 9 | 28 | Sri T.Rama Rao | 11-12-08 | 10-12-2011 | 500 | 167 | 667 | 69 | 11-12-2011 to 10-12-2014 |
| 10 | 29 | Sri T.Rama Rao | 11-12-08 | 10-12-2011 | 500 | 167 | 667 | 69 | 11-12-2011 to 10-12-2014 |
| 11 | 30 | Sri T.Rama Rao | 11-12-08 | 10-12-2011 | 500 | 167 | 667 | 69 | 11-12-2011 to 10-12-2014 |
| 12 | 35 | Sri G.Sravan | 5-1-09 | 4-1-2012 | 200 | 67 | 267 | 28 | 5-1-2012 to 4-1-2015 |
| 13 | 42 | Sri M.Koteswara Rao | 5-1-09 | 4-1-2012 | 200 | 67 | 267 | 28 | 5-1-2012 to 4-1-2015 |

II. Darsipet Shopping Complex:-

| S. No. | Shop No. | Name of the Lessee | First allotment date | Lease expiry date | Present rent Rs. | 33 1/3% rent enhanced | Enhanced Rent to be collected Rs. | Service Tax @ 10% | Lease period to be extended |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 3 | Sri Alisetty Srinu | 20-12-08 | 19-12-2011 | 550 | 183 | 733 | 76 | 20-12-2011 to 19-12-2014 |
| 2 | 5 | Sri T.L.Prasad | 21-3-2009 | 20-3-2012 | 225 | 75 | 300 | 31 | 21-3-2012 to 20-3-2015 |

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 3 | 10 | Sri Ramavath Ramu | 20-12-2008 | 19-12-2011 | 225 | 75 | 300 | 31 | 20-12-2011 to 19-12-2014 |
| 4 | 14 | Sri T.Ganesh | 1-3-2009 | 28-02-2012 | 550 | 183 | 733 | 76 | 1-3-2012 to 28-02-2015 |

III. Krishna Lanka (Ambetkar) Shopping Complex:-

| S. No. | Shop No. | Name of the Lessee | First allotment date | Lease expiry date | Present rent Rs. | 33 1/3% rent enhanced | Enhanced Rent to be collected Rs. | Service Tax @ 10.3% | Lease period to be extended |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | Sri D.Kameswaramma | 1-2-2003 | 31-1-2012 | 1612 | 537 | 2149 | 221 | 1-2-2012 to 31-1-2015 |
| 2 | 4 | Sri M.Srinivasa Rao | 1-2-2003 | 31-1-2012 | 1573 | 524 | 2097 | 216 | 1-2-2012 to 31-1-2015 |
| 3 | 9 | Sri L.Nageswara Rao | 1-2-2003 | 31-1-2012 | 1649 | 550 | 2199 | 227 | 1-2-2012 to 31-1-2015 |
| 4 | 12 | Sri K.Satyanarayana | 1-2-2003 | 30-12-2011 | 1649 | 550 | 2199 | 227 | 1-2-2011 to 30-12-2014 |
| 5 | 13 | Sri Srinivasa Rao | 1-2-2003 | 31-1-2012 | 1681 | 560 | 2241 | 231 | 1-2-2012 to 31-1-2015 |
| 6 | 18 | Sri K.Sadasiva Rao | 1-2-2003 | 31-1-2012 | 1649 | 550 | 2199 | 227 | 1-2-2012 to 31-1-2015 |

IV. O.D.A Community Hall Shops:-

| S. No. | Shop No. | Name of the Lessee | First allotment date | Lease expiry date | Present rent Rs. | 33 1/3% rent enhanced | Enhanced Rent to be collected Rs. | Service Tax @ 10.3% | Lease period to be extended |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 1 | Sri V.Srinivasa Rao | 1-1-2009 | 31-12-2011 | 300 | 100 | 400 | 41 | 1-1-2012 to 31-12-2014 |
| 2 | 4 | Sri B.Venkateswara Rao | 1-1-2009 | 31-12-2011 | 300 | 100 | 400 | 41 | 1-1-2012 to 31-12-2014 |

పై షాపింగ్ కాంప్లెక్సుల యొక్క చుట్టుప్రక్కల గల ప్రైవేటు షాపుల అద్దె చ.అ.నకు విలువలను తనిఖీ చేసి ప్రస్తుతము నగరపాలక సంస్థ రెన్యూవల్ చేయు పై షాపింగ్ కాంప్లెక్సులోని షాపుల యొక్క అద్దె విలువలతో పోల్చుతూ చ.అ.నకు గల విలువలను ఈ క్రింది పట్టికలో పేర్కొనడమైనది.

| వ నెం. | షాపింగ్ కాంప్లెక్సు పేరు | నగరపాలక సంస్థలోని షాపుల అద్దె విలువ చ.అ.నకు రూ. | ప్రైవేటు షాపుల అద్దె విలువ చ.అ.నకు రూ. |
|---|---|---|---|
| 1 | బ్రహ్మానంద రెడ్డి షాపింగ్ కాంప్లెక్సు | 9.10 | 11.25 |
| 2 | ఓ.డి.ఏ కమ్యూనిటీ హాలు షాపు | 6.05 | 11.25 |
| 3 | కృష్ణలంక షాపింగ్ కాంప్లెక్సు | 32.15 | 29.24 |

పై పట్టికను పరిశీలించగా, ప్రైవేటు షాపుల అద్దె, నగరపాలక సంస్థ షాపింగ్ కాంప్లెక్సులైన బ్రహ్మానందరెడ్డి మరియు ఓ.డి.ఏ కమ్యూనిటీ హాలు షాపుల అద్దె కన్నా హెచ్చుగాయున్నది. తదుపరి నగరపాలక సంస్థ కాంప్లెక్సు అయిన కృష్ణలంక షాపింగ్ కాంప్లెక్సులోని షాపుల అద్దె విలువ ప్రైవేటు

షాపుల కన్నా హెచ్చుగాయున్నది. సదరు పై షాపింగ్ కాంప్లెక్సులోని షాపులు లీజుకిచ్చి ఇప్పటికి 12సం.ల లోపు మాత్రమే అయినది. కావున సదరు పై షాపుల యొక్క లీజు కాల పరిమితిని మరియొక 3 సంవత్సరముల కాలమునకు పొడిగించుటకు ప్రస్తుతము చెల్లించుచున్న అద్దెను 33 1/3 శాతము చొప్పున పెంచుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.N3-127876/2009)

2/713- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన ఎన్.టి.ఆర్ షాపింగ్ కాంప్లెక్స్ మరియు బియ్యపు కొట్ల బజార్, కృష్ణలంక నందలి ఈ దిగువ తెలిపిన షాపులకు లీజు కాలపరిమితి వాటికెదురుగా చూపబడిన విధముగా ముగిసినందున సదరు షాపుల లీజుకాల పరిమితి మరియొక మూడు సంవత్సరముల కాలమునకు జి.ఓ.యం.యస్.నెం.389, తేది.24-9-2004 ప్రకారము ప్రస్తుత లీజు షరతుల ననుసరించి, ప్రస్తుతము చెల్లించుచున్న అద్దెపై 33 1/3 శాతము చొప్పున అద్దెను పెంపుదల చేయవలసివున్నది. మరియు కేంద్ర ప్రభుత్వము వారికి చెల్లించవలసిన 10.3% సర్వీసు టాక్సు కూడా లీజుదారుల నుండి వసూలు చేయవలసి వున్నది. సదరు షాపుల వివరములు ఈ దిగువ చూపబడినవి.

1) N.T.R Shopping Complex:-

| Sl No | Shop No | Name of the Lessee | Extent of Shop | First allotment date | Lease expiry date | Present rent Rs. | 33 1/3% rent enhanced | Enhanced Rent to be collected Rs. | Service Tax @ 10.3 % | Lease period to be extended |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 7 | Sri T.Rosi Reddy | 236.25 | 23-9-02 | 22-9-2011 | 4,201/- | 1400 | 5601 | 577 | 23-9-11 to 22-9-14 |
| 2 | 8 | Sri V.Sambireddy | 236.25 | 23-9-02 | 22-9-2011 | 4,201/- | 1400 | 5601 | 577 | 23-9-11 to 22-9-14 |
| 3 | 13 | Sri Achilaram | 236.25 | 3-3-10 | 16-8-2011 | 5,600/- | 1866 | 7466 | 769 | 17-8-11 to 16-8-14 |
| 4 | 75 | Sri D.Deenesh Babu | 212.63 | 20-12-05 | 19-12-2011 | 4,033/- | 1344 | 5377 | 554 | 20-12-11 to 19-12-14 |
| 5 | 82 | Sri A.Chandra Sekhar Reddy | 106.31 | 30-10-02 | 29-10-11 | 1,892/- | 631 | 2523 | 260 | 30-10-11 to 29-10-14 |
| 6 | 100 | Sri Md Ibrahim and P.V.V Subba Rao | 106.31 | 4-2-06 | 3-2-12 | 2,017/- | 672 | 2689 | 277 | 4-2-12 to 3-2-15 |
| 7 | LGF4 | Sri P.Manmohan krishna | 236.25 | 23-9-02 | 22-9-2011 | 4,201/- | 1400 | 5601 | 577 | 23-9-11 to 22-9-14 |
| 8 | LGF6 | Sri Sk.Jhony Basha | 334.8 | 4-2-08 | 4-2-12 | 7,937/- | 2645 | 10582 | 1090 | 5-2-12 to 4-2-15 |
| 9 | LGF7 | Sri Sk.Jhony Basha | 236.25 | 4-4-08 | 14-3-2012 | 4,201/- | 1400 | 5601 | 577 | 15-3-12 to 14-3-15 |

2) Biyyapu Kotla Bazar, Krishna Lanka:-

| Sl No | Shop No | Name of the Lessee | Extent of Shop | First allotment date | Lease expiry date | Present rent Rs. | 33 1/3% rent enhanced | Enhanced Rent to be collected Rs. | Service Tax @ 10.3 % | Lease period to be extended |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 3 | G.Srinivasa Rao | 45 | 1-4-2003 | 31-3-2012 | 758 | 253 | 1011 | 104 | 1-4-12 to 31-3-15 |
| 2 | 5 | S.Kasi Reddy | 45 | 1-4-2004 | 31-3-2012 | 758 | 253 | 1011 | 104 | 1-4-12- to 31-3-15 |

పై షాపింగ్ కాంప్లెక్సుల యొక్క చుట్టుప్రక్కల గల ప్రైవేటు షాపుల అద్దె చ.అ.నకు విలువలను తనిఖీ చేసి ప్రస్తుతము నగరపాలక సంస్థ రెన్యూవల్ చేయు పై షాపింగ్ కాంప్లెక్సులోని షాపుల యొక్క

అద్దె విలువ చ.అ.నకు గల విలువలను ఈ క్రింది పట్టికలో పేర్కొనడమైనది.

| వ నెం. | షాపింగ్ కాంప్లెక్సు పేరు | నగరపాలక సంస్థలోని షాపుల అద్దె విలువ చ.అ.నకు రూ. | ప్రైవేటు షాపుల అద్దె విలువ చ.అ.నకు రూ. |
|---|---|---|---|
| 1 | ఎన్.టి.ఆర్ షాపింగ్ కాంప్లెక్సు | 25.80 | 24.46 |
| 2 | బియ్యపు కొట్ల బజార్, కృష్ణలంక | 22.46 | 20.40 |

నగరపాలక సంస్థ షాపింగ్ కాంప్లెక్సులోని షాపుల అద్దె (చ.అ.కు) విలువ ప్రైవేటు షాపుల అద్దె విలువ (చ.అ.కు) కన్నా హెచ్చుగా ఉన్నది. సదరు పై షాపింగ్ కాంప్లెక్సులోని షాపులు లీజుకిచ్చి ఇప్పటికి 12సం.ల లోపు మాత్రమే అయినది. కావున సదరు పై షాపుల యొక్క లీజు కాల పరిమితిని మరియొక 3 సంవత్సరముల కాలమునకు పొడిగించుటకు ప్రస్తుతము చెల్లించుచున్న అద్దెను 33 1/3 శాతము చొప్పున పెంచుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.N3-4618/96)

3/714- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన ఐ.జీ.యం.సి షాపింగ్ కాంప్లెక్స్ మరియు కృష్ణదేవరాయ షాపింగ్ కాంప్లెక్సు నందలి ఈ దిగువ తెలిపిన షాపులకు లీజు కాల పరిమితి వాటికెదురుగా చూపబడిన విధముగా ముగిసినందున సదరు షాపుల లీజు కాల పరిమితి మరియొక మూడు సంవత్సరముల కాలమునకు జి.ఓ.యం.యస్. నెం.389, తేది.24-9-2004 ప్రకారము ప్రస్తుత లీజు షరతుల ననుసరించి, ప్రస్తుతము చెల్లించుచున్న అద్దెపై 33 1/3 శాతము చొప్పున అద్దెను పెంపుదల చేయవలసివున్నది. మరియు కేంద్ర ప్రభుత్వము వారికి చెల్లించవలసిన 10.3% సర్వీసు టాక్సు కూడా లీజుదారుల నుండి వసూలు చేయవలసి వున్నది. సదరు షాపుల వివరములు ఈ దిగువ చూపబడినవి.

**<u>I.G.M.C Shopping Complex:-</u>**

| S No | Shop No. | Name of the Lessee | First allotment date | No of years comple-ted | Lease expiry date | Present rent Rs. | 50% rent enhan - ced | Enhanced Rent to be collected Rs. | Service Tax @ 10.3% | Lease period to be extended |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | ABLK | P.Ramu | 12-3-08 | 3Y | 11-3-2011 | 5956 | 2978 | 8934 | 920 | 12-3-2011 to 11-3-2014 |

**Sri Krishnadevaraya Shopping Complex:-**

| S No | Shop No. | Name of the Lessee | First allotment date | No of years completed | Lease expiry date | Present rent Rs. | 50% rent enhan - ced | Enhanced Rent to be collected Rs. | Service Tax @ 10.3% | Lease period to be extended |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | GF12 | Javar Hussain | 22-4-05 | 6Y | 21-4-11 | 1868 | 934 | 2802 | 289 | 22-4-2011 to 21-4-2014 |
| 2 | GF9 | M/s.Sowbhagya Press | 1-5-05 | 6Y | 30-4-2011 | 1920 | 960 | 2880 | 297 | 1-5-2005 to 30-4-2014. |

కావున పైన ఉదహరించిన షాపుల లీజు కాల పరిమితిని మరియొక 3 సంవత్సరముల కాలమునకు పొడిగించుచూ ప్రస్తుతము చెల్లించుచున్న అద్దెను 33 1/3 శాతము చొప్పున పెంచుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచగా, స్థాయీ సంఘము వారు వారి తీర్మానము నెం.392, తేది: 4-6-2011లో ఈ క్రింది విధముగా తీర్మానించినారు: "ప్రక్కనున్న ప్రయివేటు షాపుల అద్దె విలువలతో ప్రతిపాదిత అద్దె విలువ సమానమని తనిఖీచేసి సర్టిఫికెట్‌తో తదుపరి సమావేశము నందు ప్రవేశపెట్టవలసినదిగా తీర్మానించియున్నారు".

సదరు తీర్మానము ప్రకారము ఐ.జీ.యం.సి కాంప్లెక్సు మరియు శ్రీ కృష్ణదేవరాయల కాంప్లెక్సుల చుట్టు ప్రక్కల గల ప్రైవేట్ షాపుల అద్దె విలువలను తనిఖీ చేయగా, ఐ.జీ.యం.సి కాంప్లెక్సు మరియు శ్రీ కృష్ణదేవరాయ షాపింగ్ కాంప్లెక్సు యొక్క నెలసరి అద్దె విలువలు చుట్టుప్రక్కల గల షాపుల నెలసరి అద్దె విలువలతో పోల్చినప్పుడు విలువల వ్యత్యాసము షుమారు 100% పైబడి ఉన్నందున ఈ సారికి 50% పెంపుదల చేయుచూ తదుపరి పెంపుదల జి.ఓ.యం.యస్ నెం.120, తేది.31-03-2011 ప్రకారము లీజుకాలము ప్రతి 3 సం.లకు 33 1/3% చొప్పున మార్కెట్ ధరలతో పోల్చిన ఏది ఎక్కువైనచో దానిని పరిగణనలోనికి తీసుకొనుటకుగాను అనుమతివ్వవలసినదిగాను అదే ప్రకారము లీజు షరతులను మార్పు చేయుచూ ఈ షరతులను కూడా నమోదు చేయవచ్చునని తెలియజేయడమైనది.

ఈ సందర్భములో స్థాయీ సంఘము వారికి తెలియజేయునదేమనగా సదరు షాపులు లీజుకిచ్చి ఇప్పటికి 12 సం.ల లోపు మాత్రమే అయినది. కావున సదరు పై షాపుల యొక్క లీజు కాల పరిమితిని మరియొక 3 సంవత్సరముల కాలమునకు పొడిగించుటకు ప్రస్తుతము చెల్లించుచున్న అద్దెపై 50% శాతము చొప్పున పెంచుటకుగాను మరియు తదుపరి పెంపుదల ప్రతి 3 సం.ములకు 33 1/3% చొప్పున లేదా మార్కెట్ ధరలతో పోల్చిన ఎడల ఏది ఎక్కువైనచో సదరు విలువను మాత్రమే పరిగణనలోకి తీసుకొనబడునని కూడా షరతులలో నమోదు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (N4-113582/11)

4/715- శ్రీ డి.రామారావు వారి యొక్క దరఖాస్తు తేది.25-11-2011 నందు యన్.టి.ఆర్ షాపింగ్ కాంప్లెక్సులోని షాపు నెం.LGSTD నందు తాను మరియు శ్రీ బి.ఏడుకొండలు గారు కలసి జాయింటుగా వ్యాపారము చేయుచున్నామనియూ, కానీ శ్రీ బి.ఏడుకొండలు గారు కుటుంబ అవసరాల వలన వ్యాపారము నుండి వైదొలగి సదరు షాపును తనకు దఖలు పరచినారనియూ కనుక నగరపాలక సంస్థ రికార్డులలో తన పేరుతో మార్పు చేయవలసినదిగా కోరియున్నారు. అదే విధముగా శ్రీ బి.ఏడుకొండలు గారు కూడా వారి యొక్క దరఖాస్తు తేది.25-11-2011 నందు సదరు షాపు నెం. LGSTD ను శ్రీ డి.రామారావు గారి పేరుతో మార్పు చేయుటకు తనకు ఎటువంటి అభ్యంతరము లేదని తన సమ్మతిని తెలియజేసియున్నారు.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.387, తేది.8-2-2001 ననుసరించి శ్రీ డి. రామారావు గారు వారి పేరు కార్పోరేషను రికార్డులలో మార్పు నిమిత్తము నెలసరి అద్దె రూ.1,333/-లు చొప్పున 1.మ్యూటేషన్ ఫీజుగా 18 నెలల అద్దె మరియు 6 నెలల సెక్యూరిటీ డిపాజిట్టు నిమిత్తం రూ.31,992/-లు డి.డి నెం.498662 మరియు 498663, తేది.18-01-2010 (బి.ఏ నెం.1851, 1852, తేది.10-02-2010) ద్వారా చెల్లించినారు. 2.పార్టనర్ షిప్ డీడ్ 3.రిటైరింగ్ పార్టనర్ వద్ద నుండి అంగీకార పత్రమును ఇచ్చియున్నారు. కార్పోరేషను రికార్డుల ప్రకారము ఈ క్రింది సమచారమును తెలియజేయడమైనది.

| Sl. No | Name of the lessee | Shop extent | Date of First allotment | No.of years compl eted | Rent per month Rs. | Rent paid up to | Name of the partner in favaour of mutation requested | Remarks |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 1 | Sri B.Edukondalu | 72.63 | 1-1-2004 | 8 | 1333/- | Jan/ 2012 | D.Rama Rao | |

ప్రస్తుతము దరఖాస్తుదారుడైన శ్రీ డి.రామారావు గారు సదరు షాపు నందు వ్యాపారము చేయుచున్నారు. కనుక నగరపాలకసంస్థ రికార్డులలో యన్.టి.ఆర్ షాపింగ్ కాంప్లెక్సులోని షాపు నెం.LGSTD దాఖలా రికార్డు దాఖలా లీజుదారైన శ్రీ బి.ఏడుకొండలు గారి పేరును తొలగించి శ్రీ డి.రామారావు గారి పేరుతో మార్పు చేయు నిమిత్తము స్థాయీ సంఘము వారి ముందుంచబడిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎన్3-115695/2011)

5/716- విజయవాడ నగరపాలక సంస్థలో ఉన్న వివిధ కాంప్లెక్సులలోని ఖాళీ షాపులను భర్తీ చేయుటకు ది.18-03-2011న జరిగిన బహిరంగ వేలములో నిర్వహించబడినది. టెండరుదారులు సీల్డు టెండర్ల నందు మరియు బహిరంగ వేలము నందు హెచ్చు మొత్తము ఆఫరు చేసిన వారి వివరములు ఈ క్రింది స్టేట్‌మెంట్ నందు చూపడమైనది.

| S. No. | Shop No. | Shop Extent in Sq.Ft. | Rent per month | Name of the highest bidder Sarvasri: | Good will fixed by the office Rs. | Good will offered by the tende-rer Rs. | Date of hando ver of shops | Lease in force | Remarks |
|---|---|---|---|---|---|---|---|---|---|
| SRI KRISHNADEVARAYA SHOPPING COMPLEX:- | | | | | | | | | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| 1 | GF23 | 116.62 | 2,300/- | T.Srinu | 10,000/- | 1,25,000/- | 1-9-11 | 1-9-11 to 31-8-14 | Good will offered in sealed tender |
| 2 | FF9 | 116.62 | 1,500/- | Ch.Sridhar | 10,000/- | 37,000/- | 4-9-11 | 4-9-11 to 3-9-14 | Good will offered in open auction. |
| 3 | FF18 | 116.62 | 1,500/- | T.Subrahmanyesw ara Rao | 10,000/- | 47,000/- | 3-6-11 | 3-6-11 to 2-6-14 | Good will offered in open auction |
| 4 | FF23 | 116.62 | 1,500/- | V.Udaya Bhanu | 10,000/- | 26,000/- | 1-6-11 | 1-6-11 to 31-5-14 | Good will offered in open auction |
| 5 | S.F.11 | 116.62 | 1,150/- | Smt.A.S.L.Kamala vathi | 10,000/- | 21,222/- | 1-6-11 | 1-6-11 to 31-5-14 | Good will offered in Sealed tender |
| 6 | S.F.13 | 116.62 | 1,150/- | I.Sreenivasa Rao | 10,000/- | 19,000/- | 5-7-11 | 5-7-11 to 4-7-14 | Good will offered in open auction |
| **NEAR I.G.M.C COMPLEX DWAKRA BAZAR:-** | | | | | | | | | |
| 7 | 10 | 195 | 2,500/- | V.V.Apparao | 25,000/- | 4,45,000/- | 1-6-11 | 1-6-11 to 31-5-14 | Good will offered in open auction |

పై తెలిపిన స్టేట్‌మెంటు ప్రకారము హెచ్చు మొత్తము గుడ్‌విల్ ఆఫరు చేసిన టెండరుదారులకు షాపులను కేటాయించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరగా తీర్మానము నెం.321, తేది.05-05-2011 నందు "వాయిదా వేయుచూ 12 సం.ముల పైబడి రెన్యూవల్ చేయుటకు గల కారణములతో తదుపరి సమావేశము నందు ప్రవేశ పెట్టవలసినదిగా" తీర్మానించియున్నారు.

గుడ్‌విల్ మరియు సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించవలసినదిగా హెచ్చు టెండరుదారులకు నోటీసులు జారీ చేయబడియుండి మరియు సదరు మొత్తములు చెల్లించిన టెండరుదారులకు షాపులను స్వాధీనము చేయుట జరిగినది. ఆఫీసు వారు తీసుకున్న చర్యను H.M.C Act 148 ప్రకారము స్థాయీ సంఘము వారి అనుమతి పొందవలసియున్నది.

అదే విధముగా పై తెలిపిన స్టేట్‌మెంటులోని టెండరుదారులను బ్యాలెన్సు గుడ్‌విల్ మరియు 6 నెలల అద్దె సెక్యూరిటీ డిపాజిట్టు చెల్లించవలసినదిగా స్థాయీ సంఘము వారి అనుమతికి లోబడి నోటీసులు జారీ చేయబడినవి. ఈ షాపులన్నియూ మొదటి సారిగా కేటాయించుచున్నందున పైన తెలిపిన కారణము వర్తించనందున మరియు ఆర్థిక సం.ము ముగింపు కారణమున రెవిన్యూ కలెక్షన్సు నిమిత్తం ఆఫీసు వారు తీసుకున్న చర్యను ర్యాటిఫై చేయవలసినదిగాను మరియు సదరు షాపులను స్వాధీనము చేసిన తేదీ నుండి 3 సంవత్సరముల కాలమునకు లీజుకిచ్చుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది. (N4-113732/2011)

6/717- విజయవాడ నగరపాలక సంస్థలో గ్రేడు - 2 వర్క్ ఇన్‌స్పెక్టర్లుగా పనిచేయుచూ ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.యం.యస్. నెం.370, తేది.04-08-1984 ప్రకారము అవసరమగు సర్వీసు పూర్తి చేసిన 14 మంది గ్రేడు - 2 వర్క్ ఇన్‌స్పెక్టర్లకు గ్రేడు - 1 వర్క్ ఇన్‌స్పెక్టర్లుగా పదోన్నతి కల్పించుటకు తీర్మానించిన స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.396, తేది.04-06-2011ను చదవడమైనది.

సదరు స్థాయీ సంఘము వారి తీర్మానము నందు సీరియల్ నెం.14 నందు పేర్కొనబడిన శ్రీ యస్. శ్రీరాములు, వర్క్ ఇన్‌స్పెక్టరు గారి వివరములలో వారికి ది.24-07-2010 నుండి పదోన్నతి కల్పించవలసినదిగా పేర్కొనబడినది. కానీ, సదరు శ్రీ యస్. శ్రీరాములు, వర్క్ ఇన్‌స్పెక్టరు తాను ది.23-07-2006 నాటికే యల్.సి.ఇ. పూర్తిచేసి యున్నందున, ఆ తేదీ నుండి గ్రేడు-1 వర్క్ ఇన్‌స్పెక్టరు పదోన్నతి అమలయ్యే విధముగా ఉత్తర్వులు జారీ చేయవలసినదిగా కోరిన మీదట సదరు తీర్మానము నెం.396, తేది.04-06-2011 నందు పేర్కొనిన పట్టికలోని శ్రీ యస్.శ్రీరాములు, వర్క్ ఇన్‌స్పెక్టరు గారికి గ్రేడు-1 పదోన్నతి అమలు తేదీని ది.23-07-2006గా సవరణచేసి రికార్డు చేయుటకుగాను సూచించుచున్న ఆఫీసు వారి ప్రతిపాదనను చదవడమైనది. (Rc.C5-150693/2010)

7/718 - విజయవాడ నగరపాలక సంస్థ వెహికల్ డిపో నందు పనిచేయుచున్న 62 మంది డ్రైవర్లు, 62 మంది క్లీనర్స్ ప్రస్తుతము కాంట్రాక్టరు ద్వారా జీతములు పొందుచున్నారనియు సదరు కాంట్రాక్టు 4 నెలలకు ఒకసారి ఇంజనీరింగ్ వారిచే ఈ టెండరు పిలుచుట వలన సదరు కాంట్రాక్టు ప్రక్రియ పూర్తి చేసి డ్రైవర్లు క్లీనర్లు జీతభత్యములు ఇచ్చుటకు ఆలస్యము అగుచున్నది. సదరు డ్రైవర్లు క్లీనర్లు సి.యం.ఇ.వై. గ్రూపులుగా ఏర్పాటు చేసి ప్రస్తుతము పారిశుధ్యపని నిర్వహించుచున్న డ్వాక్రా మరియు సి.యం.ఇ.వై. గ్రూపులకు కార్పోరేషన్ వారు మినిమం వేజస్ చెల్లించే విధముగా సదరు డ్రైవర్లు, క్లీనర్లకు కూడా చెల్లించుటకుగాను అభ్యర్థించి యున్నారు.

జి.ఓ.యంయస్.నెం.3, ది.12-01-2011 ప్రకారము ఒక్కొక్క కాంట్రాక్టు డ్రైవరుకు నెలకు రూ.8000/-లు మరియు ఒక్కొక్క కాంట్రాక్టు క్లీనరుకు రూ.6,700/-లు మినిమం వేజస్ చెల్లించవలసినదిగా పేర్కొనబడినది. అందువలన డ్రైవర్లు క్లీనర్లు కూడా మినిమం వేజస్ ఇవ్వమని అభ్యర్థించుట వలన, నగరపాలక సంస్థకు కూడా మినిమం వేజస్ ఇవ్వవలసిన బాధ్యత ఉన్నందువలన వారి అభ్యర్థనను పరిగణలోనికి తీసుకొని మినిమం వేజస్ పే చేయుటకు తగిన పద్ధతిపై నిర్ణయము తీసుకొన వలసిన ఆవశ్యకత ఉన్నది. ప్రతీ 4 నెలలకు ఒకసారి ఇంజనీరింగ్ వారిచే టెండర్లు పిలువబడి జీతములు ఇచ్చుటలో కలుగు ఆలస్యమును నివారించుటకు గాను, మరియు ప్రతీ నెల మిగతా పారిశుధ్య కార్మికులతో సమానముగా ఒకేసారి జీతములు ఇచ్చుటకు గాను సి.యం.ఇ.వై/డ్వాక్రా వారి పద్ధతిన అవలంభించవలసిన ఆవశ్యకత ఉన్నది. ఆ విధముగా వెహికల్ డిపో నందు పారిశుధ్య విభాగములో ప్రస్తుతము పనిచేయుచున్న 62 మంది డ్రైవర్లను మరియు 62 మంది క్లీనర్లను సి.యం.ఇ.వై. గ్రూపులుగా ఏర్పాటు చేసుకొనుటకు అనుమతి ఇవ్వవలసి యున్నది.

డ్రైవరునకు నెలకు రూ.8,000/-లు జీతము మరియు ఎంప్లాయర్ కంట్రిబ్యూషన్ క్రింద ఇ.పి.యఫ్. రూ.1089 (13.61%) మరియు ఇ.యస్.ఐ. రూ.380/-(4.75%) తో కలిపి రూ.9,469/-గాను, క్లీనరుకు నెలకు రూ.6700/-లు జీతము మరియు ఎంప్లాయర్ కంట్రిబ్యూషన్ క్రింద ఇ.పి.యఫ్. రూ.912/-(13.61%) మరియు ఇ.యస్.ఐ. రూ.318(4.75%) తో కలిపి రూ.7,930/-లు చెల్లించుటకుగాను సదరు 62 మంది కాంట్రాక్టు డ్రైవర్లకు రూ.5,87,078/-లు మరియు 62 మంది కాంట్రాక్టు క్లీనర్లకు 1 నెలకు రూ.4,91,660/-లు, మొత్తము రూ.10,78,738/-లు ఖర్చు ఆగును.

కావున 62 మంది కాంట్రాక్టు డ్రైవర్లు మరియు 62 మంది కాంట్రాక్టు క్లీనర్లు సి.యం.ఇ.వై. గ్రూపులుగా ఏర్పాటు చేసి ప్రస్తుతము పారిశుధ్య పని చేయుచున్న డ్వాక్రా, సి.యం.ఇ.వై. వారికి చెల్లించే విధముగానే సదరు డ్రైవర్లు, క్లీనర్లకు కూడా కార్పోరేషన్ వారే జీత భత్యములు చెల్లించుట కొరకు స్థాయీ సంఘం వారి అనుమతి కోరగా సదరు స్థాయి సంఘము తీర్మానము నెం.528, తేది: 3-11-2011 న "గ్రూపు వారు ప్రభుత్వ నిబంధనల మేరకు రిజిస్ట్రేషన్ చేసుకొన్న తదుపరి నిర్ణయము కొరకు ఉంచవలసినదిగా తీర్మానించడమైనది".

అందుపై సదరు కాంట్రాక్టు డ్రైవర్లు మరియు క్లీనర్లు సొసైటిగా ఏర్పడి రిజిస్టర్ నెం.312/2011, తేది: 2-12-2011 న సంఘముల రిజిష్ట్రారు వద్ద రిజిస్ట్రేషన్ చేయబడినది. కావున 62 మంది కాంట్రాక్టు డ్రైవర్లు మరియు 62 మంది కాంట్రాక్టు క్లీనర్లకు పారిశుథ్య పని చేయుచున్న డ్వాక్వా, సి.యం.ఇ.వై. వారికి చెల్లించే విథముగానే సదరు డ్రైవర్లు, క్లీనర్లకు కూడా కార్పోరేషన్ వారే జీత భత్యములు చెల్లించుట కొరకు స్థాయీ సంఘం వారి అనుమతి కొరకు ఉంచటమైనది. (ఆర్.సి.ఎఫ్.13-152909/2011)

8/719- విజయవాడ నగరములో పట్టణ పేదరికమును నిర్మూలన నిమిత్తము ఇందిరా క్రాంతి పథము (IKP) అర్బన్ అమలుపరచుటలో భాగముగా స్వయం సహాయక సంఘాలను బలపర్చుటకు మరియు ఇతర ప్రభుత్వ వెల్ఫేర్ కార్యాక్రమములను అమలుపరచుటకు మరియు నగర పరిధి కూడ మిక్కిలిగా విస్తరించియున్నందున జనాభా కూడా అదే నిష్పత్తి పెరిగినందున యు.సి.డి. విభాగము నందు ముగ్గురు జూనియర్ స్పెషలిస్టులు అవసరము వున్నందున, తాత్కాలికముగా కాంట్రాక్టు పద్ధతిలో నెలకు రూ.10000/- గౌరవ వేతనము నగరపాలక సంస్థ జనరల్ ఫండ్సు నుండి చెల్లించు విధముగా ఈ క్రింది వారిని జూనియర్ స్పెషలిస్టులుగా నియమించుట జరిగినది. స్థాయీ సంఘ తీర్మానము నెం.292, తేది.17-3-2011 ననుసరించి వారి కాల పరిమితి ఈ దిగువ తెల్పిన విధముగా వివిధ తేదీలలో ముగిసియున్నందున భవిష్యత్తులో కృష్ణా జిల్లా సమాఖ్య వారిచే నామినేట్ చేయబడి కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుచున్న వారి అందరి కాంట్రాక్టు కాలము ఒకే తేదినందు ముగియునట్లుగా అనగా ది.17-5-2012 గా నిర్ణయిస్తూ ఈ క్రింది ప్రతిపాదనలు సమర్పించడమైనది.

| వ. నెం. | జూనియర్ స్పెషలిస్టు పేరు | కాంట్రాక్టు కాల పరిమితి ముగిసిన తేది. | గౌరవ వేతనం రూ. | ప్రతిపాదిత పొడిగించు కాలము |
|---|---|---|---|---|
| 1 | శ్రీమతి డి.పావని | 2-11-2011 | 10000/- | 17-5-2012 |
| 2 | శ్రీ జి.శివరామకృష్ణ | 16-11-2011 | 10000/- | 17-5-2012 |
| 3 | కుమారి యస్.శ్వేత | 06-1-2012 | 10000/- | 17-5-2012 |

పై తెల్పిన విధముగా ముగ్గురు జూనియర్ స్పెషలిస్టుల కాంట్రాక్టు కాలపరిమితి పొడిగించుటకు మరియు వీరి సేవలను జిల్లా సమాఖ్య ద్వారా ఉపయోగించుకొనుటకు ఆమోదము నిమిత్తము స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవటమైనది.
(ఆర్.సి.యు2- 34459/07)

9/720- స్థాయీ సంఘము తీర్మానము నెం.295, ది:17-03-2011 నందు శ్రీ ఎస్.శరత్ కుమార్ గారిని ఫిబ్రవరి- 2011 నుండి ఒక సంవత్సర కాలమునకు నెలకు రూ.22,000/-ల వేతనముపై అకౌంట్సు సెక్షను నందు జె.యన్.యన్.యు.ఆర్.యం. అకౌంట్సు నిర్వహణ, డబుల్ ఎంట్రీ నిర్వహణ మరియు టి.డి.యస్.లకు సంబంధించిన పనులను చేయించుకొనుటకుగాను తీర్మానించడమైనది.

ప్రస్తుతము జె.యన్.యన్.యు.ఆర్.యం. చివరి దశలో ఉన్నందున మరియు జె.యన్.యన్.యు.ఆర్.యం. పథకము, **"రే పథకము"** విజయవాడ నగరమునకు మంజూరై యున్నందున, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సంస్థకు సంబంధించిన డబుల్ ఎంట్రీ సిస్టమ్‌ను పటిష్టముగా అమలు పరచుటకుగాను శ్రీ ఎస్.శరత్ కుమార్ గారి సేవలు అవసరమై ఉన్నందున వారి సేవలు ది.08-02-2012 నుండి ది.07-02-2013 వరకు అనగా ఒక సంవత్సరముపాటు పొడిగించుటకు, మరియు వారికి ప్రస్తుతము చెల్లించుచున్న గౌరవ వేతనము రూ.22,000/-ల నుండి రూ.23,000/-లకు పెంచుటకుగాను వ్రాసిన ఆఫీసు సూచనను చదవడమైనది. (ఆర్.సి6-61088 / 2006)

10/721- పట్టణ సమాజాభివృద్ది విభాగము నందు కాంట్రాక్టు పద్దతిపై రోజుకు రూ.312.50 ల వేతనముపై పనిచేయుచున్న శ్రీ కె.అనిల్ కుమార్, ఎలక్ట్రీషియన్-కమ్-అటెండర్ గారి కాలపరిమితి ది.14-7-2011 వ తేదితో ముగిసియున్నందున వారి సర్వీసును మరియొక 11 నెలల కాలము పాటు పొడిగించుటకు చేసిన ఆఫీసు సూచనను స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.442, తేది: 4-8-2011 నందు వారి సర్వీసును నిలిపివేయుటకు మరియు అతని స్థానమును అవుట్‌సోర్సింగ్ ద్వారా భర్తీచేయవలసినదిగా తీర్మానించడమైనది.

అందుపై శ్రీ కె.అనిల్‌కుమార్, ఎలక్ట్రీషియన్-కమ్-అటెండర్ వారు 1995 నుండి O.D.A. లో U.C.D. విభాగమునందు మరియు ఓ.డి.ఎ. సంబంధిత సిబ్బంది విజయవాడ నగరపాలక సంస్థ నందు విలీనము తదుపరి కాంట్రాక్టు పద్దతిపై గత 16 సం.లుగా ఎలక్ట్రీషియన్-కమ్-అటెండర్‌గా పనిచేయుచున్నాననియు వారికి 40 సం.ల వయస్సు ఉన్నందువలన ఇతర ఉద్యోగ అవకాశములు లేనందున దయవుంచి అతనిని గతంలో మాదిరిగా కాంట్రాక్టు పద్దతిపై కొనసాగించవలసినదిగా ప్రార్ధించియున్నారు.

అర్జీదారుడు సమర్పించిన విషయములన్నియు యదార్ధములనియూ మరియు అతని సర్వీసు 16 సం.ల నుండి ప్రతి 89 రోజుల తదుపరి ఒక రోజు నిలుపుదలతో 11 నెలలకు ఒకసారి రెన్యువల్ చేయడం జరుగుచున్నది.

యు.సి.డి. విభాగము నందు వారి 16 సంవత్సరముల అనుభవం వలన వారి తదుపరి సేవల ఉపయోగమునూ మరియు యు.సి.డి. విభాగము నందు కాంట్రాక్టు పద్దతిపై సర్వీసు చేయుచున్న 21 మంది కమ్యూనిటీ ఆర్గనైజర్లు, 3 జూ.స్పెషలిస్టులు మరియు ఒక స్పెషలిస్టుల సర్వీసులను దృష్టిలో వుంచుకొని అదే పద్దతిపై శ్రీ కె.అనిల్‌కుమార్, ఎలక్ట్రీషియన్-కమ్-అటెండర్ గారి సర్వీసును ది.15-7-2011 న నిలుపుదల చేసి మరియొక 11 నెలల కాలము పాటు అనగా ది. 16-7-2011 నుండి 15-6-2012 వరకు ప్రతి 89 రోజుల తదుపరి ఒక రోజు నిలుపుదలతో ప్రస్తుతము చెల్లించున్న వేతనము రోజుకు రూ.312-50 ల చొప్పున పొడిగించు విషయములో పునఃపరిశీలించి నిర్ణయము తీసుకొను నిమిత్తము వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.U2-272/99)

11/722- నగరపాలక సంస్థలో పనిచేయుచున్న శ్రీ వి.సుధాకర్, సూపరింటెండెంట్ ది.14-02-2011న గల అర్జీనందు తన భార్య శ్రీమతి వి.మహాలక్ష్మి, పూర్ణా హార్ట్ కేర్ ఇన్‌స్టిట్యూట్, విజయవాడ నందు Chest pain, Evaluation, Acc, Hypertension, Diabetes+ చికిత్స చేయించుకొన్నందున అయిన మెడికల్ బిల్లు రూ.17,988/-లు మెడికల్ రియింబర్సుమెంటుగా ఇప్పించవలసినదిగా కోరినారు. దరిమిలా ఈ ఆఫీసు లేఖ ఆర్.సి.సి1-107222/2011, తేది: 28-04-2011లో సదరు శ్రీ వి.సుధాకర్, సూపరింటెండెంట్ సమర్పించిన ఒరిజినల్ మెడికల్ బిల్లులను సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, విజయవాడ వారికి పంపి స్క్రుటినీచేసి చెల్లించదగు మొత్తము తెలుపవలసినదిగా కోరడమైన దరిమిలా సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, విజయవాడ వారు సదరు బిల్లులను స్క్రుటినీచేసి వారి లేఖ Rc.C.No.2101 / G6 / 11, Dt.12-07-2011లో శ్రీమతి వి.మహాలక్ష్మికి చికిత్స నిమిత్తము అయిన ఖర్చు రూ.15,109/- చెల్లించవచ్చునని తెలిపినారు.

కనుక ఆంధ్రప్రదేశ్ I.M.A. రూల్స్ రీడ్‌విత్ జి.ఓ.ఎం.ఎస్. నెం.74, ది.15-3-05 మరియు జి.ఓ.ఎం.ఎస్. నెం.105, ది.9-4-05 హెచ్.యం. అండ్ యఫ్.డబ్ల్యు.(కె-1) డిపార్టుమెంట్ వారి ఉత్తర్వుల ననుసరించి రూ.15,109/-లు (అక్షరాల పదిహేను వేల నూట తొమ్మిది రూపాయిలు మాత్రమే) శ్రీ వి.సుధాకర్, సూపరింటెండెంట్ వారికి మెడికల్ రియింబర్సుమెంటుగా చెల్లించుటకుగాను అనుమతి కోరుచూ వచ్చిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C1-107222 / 2011).

12/723- శ్రీ అబ్దుల్ అజీమ్, టర్న్‌కాక్ వారు ది.03-01-2012న గల అర్జీనందు వారికి "Diagnosis of Coronary Artery Disease – Acute Inferior Wall MI, Post STK, Fair LV Function" చికిత్స నిమిత్తము పూర్ణా హార్ట్ ఇన్‌స్టిట్యూట్, విజయవాడ నందు ఇన్‌పేషంటుగా ది.05-11-2011 నుండి

డి.10-11-2011 వరకు హాస్పటల్ నందు ట్రీట్‌మెంట్ చేయించుకున్నట్లు తెలియపర్చుచూ, సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.27,824/- రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారికి పంపగా, సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు వారి యొక్క లేఖ నెం.242/MR/G6/11, Dt.19-10-11 నందు శ్రీ అబ్దుల్ అజీమ్, టర్న్‌కాక్‌కు రూ.27,824/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్. నెం.74, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.15.3.2005 ననుసరించి సిఫార్సు చేసినారు.

కనుక సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా తెలియజేసిన మొత్తము రూ.27,824/-లను (ఇర్వై ఏడు వేల ఎనిమిది వందల ఇర్వై నాలుగు రూపాయిలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు క్రింద శ్రీ అబ్దుల్ అజీమ్, టర్న్‌కాక్ వారికి చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.C2-100373/2012).

13/724- శ్రీ జి.వి. రమణమూర్తి, వాచ్‌మెన్ వారు ది.3-01-2012న గల అర్జీనందు వారి ఎడమ కన్నునకు కేటరాక్టు ఆపరేషను వైద్యము నిమిత్తము శ్రీదేవి కంటి హాస్పటల్, విజయవాడ నందు ఇన్‌పేషంటుగా ది.09-08-2011న హాస్పటల్ నందు ట్రీట్‌మెంట్ చేయించుకున్నట్లు తెలియపర్చుచూ, సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.13,421/- రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారికి పంపగా, సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు వారి యొక్క లేఖ నెం.241/MR/G6/11, Dt.2-2-2012 నందు శ్రీ జి.వి. రమణమూర్తి, వాచ్‌మెన్‌కు రూ.8,000/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్. నెం.74, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.15.3.2005 ననుసరించి సిఫార్సు చేసినారు.

కనుక సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా తెలియజేసిన మొత్తము రూ.8,000/-లను (ఎనిమిది వేల రూపాయిలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు క్రింద శ్రీ జి.వి. రమణమూర్తి, వాచ్‌మెన్ వారికి చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.C2-100353/2012).

14/725- శ్రీ డి.పి.యస్.ప్రసాదు, వర్కు ఇన్‌స్పెక్టరు ది.09-11-2011న గల అర్జీనందు తన భార్య అయిన శ్రీమతి డి.సీతాసుందరి గారు దుర్గా నర్సింగ్ హోమ్, ఒంగోలు నందు ది.13-06-2011న "Left Eye Cataract Sics Surgery" చేయించుకున్నారని తెలుపుతూ వైద్యము నిమిత్తము ఖర్చు చేసిన మొత్తము రూ.5800/-లు రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము పంపగా, సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు వారి యొక్క లేఖ ఆర్.సి.నెం.5507/ MR/G6/2011, తేది.12-01-2012 నందు శ్రీ డి.పి.యస్.ప్రసాదు, వర్కు ఇన్‌స్పెక్టరుకు ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 మరియు జి.వో.యం. యస్.నెం.74, హెచ్.యం. & F.W (K1) డిపార్టుమెంటు, ది.15.03.2005, జి.వో.యం.యస్. నెం.403, హెచ్.యం. & F.W (K1) డిపార్టుమెంటుల ననుసరించి మెడికల్ ఖర్చుల క్రింద రూ.5,800/-లు చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

అందుపై, సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రుటినీ తదుపరి తెలియజేసిన మొత్తము రూ.5,800/-లను (ఐదువేల ఎనిమిది వందల రూపాయిలు మాత్రమే) శ్రీ డి.పి.యస్. ప్రసాదు, వర్కు ఇన్స్పెక్టరుకు మెడికల్ రీయింబర్సుమెంటు నిమిత్తము చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.C5-161094/2011).

15/726- శ్రీ డి.పి.యస్.ప్రసాదు, వర్కు ఇన్స్పెక్టరు ది.09-11-2011న గల అర్జీనందు తను దుర్గా నర్సింగ్ హోమ్, ఒంగోలు నందు ది.13-06-2011 న "Cataract Phaco Surgery" తేదీన చేయించుకొనినందున వైద్యము నిమిత్తము ఖర్చుచేసిన మొత్తము రూ.13,153/-లు రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము పంపగా, సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు వారి యొక్క లేఖ ఆర్.సి.నెం.5508 / MR/G6/2011, తేది.12-01-2012 నందు శ్రీ డి.పి.యస్.ప్రసాదు, వర్కు ఇన్స్పెక్టరుకు ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 మరియు జి.వో.యం. యస్.నెం.74, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.15.03.2005, జి.వో.యం.యస్. నెం.403, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటుల ననుసరించి మెడికల్ ఖర్చుల క్రింద రూ.10,000/-లు చెల్లించవచ్చునని సిపార్సు చేసినారు.

అందుపై, సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రుటినీ తదుపరి తెలియజేసిన మొత్తము రూ.10,000/-లను (పదివేల రూపాయిలు మాత్రమే) శ్రీ డి.పి.యస్.ప్రసాదు, వర్కు ఇన్స్పెక్టరుకు మెడికల్ రీయింబర్సుమెంటు నిమిత్తము చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.C5-159240/2011).

16/727- శ్రీమతి వి.నాగమణి, రిటైర్డ్ సూపరింటెండెంట్, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు ది.07-09-2011 నుండి ది.11-09-2011 వరకు తను ట్రీట్మెంటు నిమిత్తము ప్రశాంత్ హాస్పటల్, విజయవాడ నందు ఇన్పేషంటుగా చేరి "LAVH"కు ట్రీట్మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.42,553/-లను రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు. దరిమిలా అర్జీతో పాటు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హాస్పటల్ హైదరాబాద్ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ ఆర్.సి. నెం.5510 / MR / G6 / 11, dt.30-12-2011నందు శ్రీమతి వి.నాగమణి, రిటైర్డ్ సూపరింటెండెంట్, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.21,000/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్విత్ జి.వో.యం.యస్. నెం.74, హెచ్.యం. & F.W (K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం.యస్. నెం.180, హెచ్.యం. అండ్ యఫ్.డబ్ల్యు. (K1) డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.వో.యం.యస్. నెం.105, హెచ్.యం. & F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007ల ననుసరించి చెల్లించవచ్చునని సిపార్సు చేసినారు.

కనుక సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, విజయవాడ, వారు స్క్రుటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.21,000/-లను (యిర్వై ఒక్క వేల రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రియింబర్సుమెంటుగా శ్రీమతి వి.నాగమణి, రిటైర్డ్ సూపరింటెండెంట్, విజయవాడ నగర పాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ వచ్చిన ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.C11-156946/2011)

17/728- శ్రీ కె.జి.జి.ప్రసాద్, రిటైర్డ్ అసిస్టెంట్ కమీషనర్, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు ది.06-12-2011 నుండి ది.07-12-2011 వరకు తను ట్రీట్‌మెంటు నిమిత్తము పూర్ణ హార్ట్ యిన్‌స్టిట్యూట్, విజయవాడ నందు ఇన్‌పేషంటుగా చేరి Chest Painకు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.8,001/-లను రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు. దరిమిలా అర్జీతో పాటు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, హైదరాబాద్ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ ఆర్.సి.నెం.102/MR/G6/11, dt.13-01-2011 నందు శ్రీకె.జి.జి.ప్రసాద్, రిటైర్డ్ అసిస్టెంట్ కమీషనర్, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.6,774/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం.&F.W(K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం.యస్.నెం.180, హెచ్.యం. అండ్ యఫ్.డబ్ల్యు. (K1)డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.వో.యం.యస్.నెం.105, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007ల ననుసరించి చెల్లించవచ్చునని సిపార్సు చేసినారు.

కనుక సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, విజయవాడ, వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.6,774/-లను (ఆరు వేల ఏడు వందల డెబ్బై నాలుగు రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రియింబర్సుమెంటుగా శ్రీకె.జి.జి. ప్రసాద్, రిటైర్డ్ అసిస్టెంట్ కమీషనర్, విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ వచ్చిన ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.C11-169377/2011)

18/729- శ్రీ జి.రామకృష్ణ ప్రసాద్, వర్కు ఇన్‌స్పెక్టరు ది.09-11-2011న గల అర్జీనందు తను Renal Allograft Receipent వైద్యము నిమిత్తము అరుణ్ కిడ్నీ సెంటరు, విజయవాడ నందు ది.27-04-2011 నుండి ది.02-11-2011 వరకు ఔట్‌పేషంటుగా చికిత్స చేయించుకొనినందున వైద్యము నిమిత్తము ఖర్చుచేసిన మొత్తము రూ.19,731/-లు రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము పంపగా, సూపరింటెండెంటు, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, విజయవాడ వారు వారి యొక్క లేఖ ఆర్.సి.నెం.5509/MR/ జి.6/II, తేది.21-01-2011 నందు శ్రీ జి.రామకృష్ణ ప్రసాద్, వర్కు ఇన్‌స్పెక్టరుకు మెడికల్ ఖర్చుల క్రింద రూ.18,981/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్. నెం.74, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.15.03.2005, జి.వో.యం.యస్.నెం.403, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటుల ననుసరించి సిపార్సు చేసినారు.

సూపరింటెండెంటు, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, విజయవాడ వారు స్క్రూటినీ తదుపరి తెలియజేసిన మొత్తము రూ.18,981/-లను (పద్దెనిమిది వేల తొమ్మిది వందల ఎనభై ఒక్క రూపాయిలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీ జి.రామకృష్ణ ప్రసాద్, వర్కు ఇన్‌స్పెక్టరుకు చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.C5-160945/2011)

19/730-శ్రీమతి బి.దమయంతి, రిటైర్డ్ అడిషనల్ అకౌంటెంట్, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు ది.13-08-2011 నుండి ది.13-08-2011 వరకు తను ట్రీట్‌మెంటు నిమిత్తము గ్లోబల్ హాస్పటల్, హైదరాబాదు నందు ఇన్‌పేషంటుగా చేరి "D Stent Removal" కు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.5,112/-లను రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు. దరిమిలా అర్జీతో పాటు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హాస్పటల్ హైదరాబాద్ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ ఆర్.సి.నెం. 5921(b) / MR / G6 /11,

dt.06-01-2012 నందు శ్రీమతి బి.దమయంతి రిటైర్డ్ అడిషనల్ అకౌంటెంట్, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.5,112/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్. నెం.74, హెచ్.యం. & F.W (K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం. యస్.నెం.180, హెచ్.యం. అండ్ యఫ్.డబ్ల్యు. (K1) డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.వో.యం.యస్. నెం.105, హెచ్.యం. & F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007ల ననుసరించి చెల్లించవచ్చునని సిపార్సు చేసినారు.

కనుక సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, విజయవాడ, వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.5,112/-లను (ఐదు వేల ఒక వంద పన్నెండు రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీమతి బి.దమయంతి రిటైర్డ్ అడిషనల్ అకౌంటెంట్, విజయవాడ నగర పాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ వచ్చిన ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.C11-163651/2011)

20/731- శ్రీమతి బి.దమయంతి, రిటైర్డ్ అడిషనల్ అకౌంటెంట్, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు ది.07-07-2011 నుండి ది.08-07-2011 వరకు తను ట్రీట్‌మెంటు నిమిత్తము గ్లోబల్ హాస్పటల్, హైదరాబాదు నందు ఇన్‌పేషంటుగా చేరి "Left Eswl + DT Stinting" కు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.49,988/-లను రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు. దరిమిలా అర్జీతో పాటు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హాస్పటల్ హైదరాబాద్ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ ఆర్.సి.నెం. 5921 (a) / MR / G6 /11, dt.06-01-2012నందు శ్రీమతి బి.దమయంతి రిటైర్డ్ అడిషనల్ అకౌంటెంట్, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.46,542/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్. నెం.74, హెచ్.యం. & F.W(K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం.యస్. నెం.180, హెచ్.యం. అండ్ యఫ్.డబ్ల్యు. (K1) డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.వో.యం.యస్. నెం.105, హెచ్.యం. & F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007ల ననుసరించి చెల్లించవచ్చునని సిపార్సు చేసినారు.

కనుక సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, విజయవాడ, వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.46,542/-లను (నలభై ఆరు వేల ఐదు వందల నలభై రెండు రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీమతి బి.దమయంతి రిటైర్డ్ అడిషనల్ అకౌంటెంట్, విజయవాడ నగర పాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూవచ్చిన ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.C11-163650/2011)

21/732- శ్రీమతి పి.శివకుమారి, జూనియర్ అసిస్టెంటు, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు వారు మే, 2011 నుండి అక్టోబరు, 2011 వరకు CAD ట్రీట్‌మెంటు నిమిత్తము Dr. Ramesh Cardiac & Multispeciality Hospital, విజయవాడ నందు ఔట్ పేషంటుగా చేరి ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.12,553/-లను రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హాస్పటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ ఆర్.సి.నెం.5723/MR/G6/II, dt.06-01-2012 నందు శ్రీమతి పి.శివకుమారి, జూనియర్ అసిస్టెంటు, నగరపాలక సంస్థ, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.12,553/-లు ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్. నెం.74, హెచ్.యం. & F.W(K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం.యస్. నెం.180, హెచ్.యం. అండ్ యఫ్.డబ్ల్యు. (K1) డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.వో.యం.యస్.

నెం.105, హెచ్.యం. & F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007ల ననుసరించి చెల్లించవచ్చునని సిపార్సు చేసినారు.

కనుక సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, విజయవాడ, వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.12,553/-లను (పన్నెండు వేల ఐదు వందల యాభై మూడు రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీమతి పి.శివకుమారి, జూనియర్ అసిస్టెంటు, విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూవచ్చిన ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.C24-161664 / 2011)

22/733- శ్రీ యం.ప్రకాశరావు, బిల్లు కలెక్టరు వారు ది.18-10-2011న గల అర్జీనందు వారి "Coronary Artery Disease-Unstable Angina, Normal LV Function, DM+, HTN+" తో భాధపడుతున్నందున వైద్యము నిమిత్తము ఇన్‌పేషంటుగా ది.11-09-11 నుండి ది.31-10-11 వరకు వివిధ హాస్పటల్స్ నందు ట్రీట్‌మెంట్ చేయించుకున్నట్లు తెలియపర్చుచూ, సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లులను రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము ది డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు వారికి పంపగా, ది డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు వారు వారి యొక్క లేఖలు 1) L.Dis No.47586 (1)/MA-B/2011, dt.26-11-11, 2) L.Dis No.58392 (1)/MA-B/2011, dt.05-01-12 నందు ఈ క్రింది తెలిపిన విధముగా శ్రీ యం.ప్రకాశరావు, బిల్లుకలెక్టరుకు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.15.3.2005 ననుసరించి సిపార్సు చేసినారు.

| Descriptions | Purna Heart Institute, Vijayawada | Care Hospitals, Nampally, Hyderabad | Praveen Cardiac Center, Vijayawada |
|---|---|---|---|
| Total amount claimed | Rs. 13,100-00 | 1,46,732-00 | 30,414-00 |
| Inadmissible Amount | 2,762-00 | 110-00 | 800-00 |
| Gross admissible amount | 10,338-00 | 1,46,622-00 | 29,614-00 |
| But limited to ceiling in terms of above G.Os. & CGHS/ NIMS/ SVIMS Packages. | 10,338-00 | 1,46,622-00 | 29,614-00 |
| Less: 10% amount cut in terms of G.O.Ms.No.74, HM &FW(K1) Dept. dt:15-03-05 | 0-00 | 0-00 | 0-00 |
| Net admissible amount | 10,338-00 | 1,46,622-00 | 29,614-00 |

కనుక, ది డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు వారు స్క్రూటినీ ద్వారా తెలియజేసిన మొత్తము రూ.10,338/- + 1,46,622/- + 29,614/- = మొత్తము రూ.1,86,574/-లను (లక్షా ఎనభై ఆరు వేల ఐదు వందల డెబ్బది నాలుగు రూపాయిలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు క్రింద శ్రీ యం.ప్రకాశరావు, బిల్లు కలెక్టరు వారికి చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.C7-154602/2011).

23/734- శ్రీ యం. సత్యనారాయణ రాజు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్తు ది.02-12-2011న గల అర్జీ నందు తను CAD-HYPER ACTUTE ANTERO LATERAL WALL MYOCARDIAL INFARCTION, GOOD LV SYSTOLIC FUNCTION, cag, Single VESSEL DISEASE (LAD-95%) POST PTCA + STENT TO LAD" వైద్యము నిమిత్తము హార్టు కేర్ సెంటరు, విజయవాడ నందు ది.22-11-2011 నుండి

ది.27-11-2011 వరకు చికిత్స చేయించుకొనినందున వైద్యము నిమిత్తము ఖర్చు చేసిన మొత్తము రూ.1,98,487/-లు రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము పంపగా, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఎ.పి. హైదరాబాదు వారు వారి యొక్క లేఖ యల్.డిస్. నెం.58793/(1)/MA-F/2011, dt.18-01-2012 నందు శ్రీ యం. సత్యనారాయణ రాజు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్తు వారికి మెడికల్ ఖర్చుల క్రింద రూ.1,08,000/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం.యస్.నెం.403, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటుల ననుసరించి సిఫార్సు చేసినారు.

డైరక్టరు ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఎ.పి., హైదరాబాదు వారు స్క్రూటినీ తదుపరి తెలియజేసిన మొత్తము రూ.1,08,000/-లను (ఒక లక్షా ఎనిమిది వేల రూపాయిలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీ యం. సత్యనారాయణ రాజు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్తు వారికి చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.C1-165682 / 2011).

24/735- శ్రీ ఎ. శివబ్రహ్మం, మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీరు తన అర్జీ ది.25-03-2011 నందు వారికి Caronary Artery Bypass Grafting (CABG) at Purna Heart Institute, విజయవాడ నందు ఇన్‌పేషంటుగా చేరి ది.04-09-2011 నుండి ది.22-09-2011 వరకు ట్రీట్‌మెంట్ చేయించుకున్నట్లు తెలియపర్చుచూ, సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన రెండు విడదల మెడికల్ బిల్లుల మొత్తము రూ.2,23,356/-లను రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ చీఫ్ ఇంజనీరు, పబ్లిక్ హెల్త్, హైదరాబాదు వారికి స్క్రుటినీ నిమిత్తము పంపవలసినదిగా కోరియున్నారు.

